


## అటెండెన్స్ యాప్‌ను ప్రభుత్వ ఉద్యోగులందరూ డౌన్‌లోడ్ చేసుకోవాలి

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

జియో అటెండెన్స్ యాప్‌ను ప్రభుత్వ ఉద్యోగులందరూ డౌన్‌లోడ్ చేసుకుని రేపటి నుండి వందశాతం హాజరును యాప్ ద్వారా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశించారు. బుధవారం జిల్లా అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ...అటెండెన్స్ యాప్‌ను రేపటి నుండి పకడ్బందీగా అమలు చేయాలని దీని ఆధారంగానే సిబ్బందికి వచ్చే నెల నుండి జీత భత్యములు అందించడం జరుగుతుందన్నారు. అటెండె న్స్ యాప్ షీట్ ఆధారంగానే సిబ్బంది జీతాలు క్లెయిమ్ చేయాలని జిల్లా అధికారులకు ఆదేశించారు.అలా కాకుండా జీతాలు క్లెయిమ్ చేసినట్లయితే సంబంధిత అధికారుల జీతాల నుండి సిబ్బందికి చెల్లించిన జీతాలను రికవరీ చేయడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు.ఆరోగ్య శాఖ,రెవెన్యూ శాఖ, వ్యవసాయ శాఖ,పంచాయతీ రాజ్ శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ తదితర శాఖలలో ఇంకా చాలా మంది సిబ్బంది అటెండెన్స్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోలేదని,వారందరినీ వెంటనే యాప్ డౌన్‌లోడ్ చేసుకునే విధంగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.

## చెన్నారం గ్రామంలో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

**తలకొండపల్లి ఫిబ్రవరి22,ప్రభాతవార్త :**

తలకొండపల్లి మండల పరిధిలోని చెన్నారం గ్రామంలో నూతనంగా బ్రహ్మోత్స వాలు నిర్వహిస్తున్నారు.గ్రామంలో గణపతి,శివలింగం,నంది,పార్వతి దేవి,సీతారామ లక్ష్మణ ,బలిపీఠ,ఆంజనేయ స్వామి ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి.ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ స్వప్న భాస్కర్ రెడ్డి తెలిపారు.బుధవారం విగ్రహాల ఊరేగింపు కంకణ ధారణ జలధీవాసనం అగ్ని ప్రతిష్ట హారతి తదితర కార్యక్రమాలు 23న మంట పారాధన,హారతి మంత్రపుష్పం తీర్థ ప్రసాద వితరణ సాయంత్రం హోమం రాత్రికి భజనలు 24న హోమం 8 గంటలకు యంత్ర ప్రతిష్ట,విగ్రహ ప్రతిష్ట ఓం మంగళహారతి తీర్థ ప్రసాదం ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున గ్రామ ప్రజలందరి సహకారంతో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు గ్రామ ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఆమె కోరారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పకుండా పాటించాలి

**-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్**
**-కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సూచనలు**
**-పాల్గొన్న జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్**


మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్, అదనపు కలెక్టర్లు, డిఆర్ఓ, తదితరులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలో తప్పకుండ పాటించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ సూచించారు. బుధవారం మేడ్చల్ జిల్లా నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్, జిల్లా అదనపు కలెక్టర్లు,డిఆర్ఓ,పలువురు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. నగరం నుంచి వివిధ జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ వీడియో కాన్ఫరెన్స్ ను నిర్వహించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ శాసనమండలి ఎన్నికల ప్రవర్తన నియమావళిని అధికారులు తప్పకుండ జిల్లాల్లో పాటించాలని, అమలు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. జిల్లా ఎన్నికల అధికారులుగ ఉన్న కలెక్టర్లు ఎప్పటికపుడు అవసరమైన చర్యలు తీసుకోవాలని వికాస్‌రాజ్ సూచించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళిని అమలు, ఓటరు తుది జాబితా,బ్యాలెట్ పేపర్, వెరిఫికేషన్ ప్రక్రియల నివేధికలు సకాలంలో పంపించటంపై జిల్లా ఎన్నికల అధికారులు ఎప్పటికపుడు స్పందించాలని చర్యలు తీసుకోవాలని అన్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటరుగా నమోదు చేసుకున్న ఉపాధ్యాయుల వివరాలు, ప్రధానంగ ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయులకు సంబంధించిన వివరాలను కొన్ని ఇవ్వాల్సి ఉందన్నారు.

పంపని వారు ఉంటే వెంటనే అప్‌లోడ్ చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగ ఎక్కడైనా ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన జరిగినట్లైతే సంబంధిత బృందాలు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. బ్యాలెట్ పత్రాలకు సంబంధించి వెరిఫికేషన్ రిపోర్టు పంపించాలని, బ్యాలెట్ బ్యాక్సులను నేరుగా కౌంటింగ్ కేంద్రానికి పంపించే విషయంపై వివరించారు. మేడ్చల్ జిల్లా నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ అమోయ్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, అభిషేక్ ఆగస్త్య, జిల్లా డిఆర్ఓ లింగ్యానాయక్, ఆర్డీఓలు రవి, మల్లయ్య, కలెక్టరేట్ ఎఓ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జాగ్రత్తగా నిర్వహించాలి

**: కలెక్టర్ నారాయణ రెడ్డి**

**వికారాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జిల్లాలో జాగ్రత్తగా నిర్వహిం చాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు.బుధవారం ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎన్నికల నోడల్ ఆఫీసర్లతో టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటరు ఐడి కార్డుల అ ుసంధానం వెంటనే అప్డేట్ చేయాలని సూచించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో పోలింగ్ బూత్‌ల వారిగా ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయుల ఓటర్ల వివరాల ు వెంటనే తెలియజేయాలని ఆదేశించారు. తహసీల్దార్ల ు వారి మండల పరిధిలో ఎం.సి.సి టీం లీడర్లుగా ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలకు విరుద్ధంగా ఉల్లంఘనలు జరగకుండా చూసుకోవాలన్నారు. జిల్లాలో 17 మండలాలలో 18 పోలింగ్ కేంద్రాల ు ఏర్పాటు చేయడం జరిగిందని, వికారాబాద్‌లో రెండు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా విద్యుత్తు, తాగునీరు, మరుగుదొడ్లతో పాటు ర్యాంపులు, అవసరమైన ఫర్నిచర్, ఫ్యా ్ల ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రానికి సంబంధించి తలుపులు, కిటికీలు బాగుండేలా చూసుకోవాలని పేర్కొన్నారు.


మంత్రి కేటీఆర్‌కు వినతి పత్రం అందజేస్తున్న చందన్‌వెల్లి భూనిర్వాసితులు

## చందన్‌వెల్లి భూనిర్వాసితులకు న్యాయం చేయండి

**-మంత్రి కెటిర్‌కు చందన్‌వెల్లి భూనిర్వాసితులు వినతి**

**షాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :**

చందన్‌వెల్లిలో కంపెనీల కోసం భూమిని సేకరించిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి న్యాయం చేయాలని చందన్‌వెల్లి భూనిర్వాసితులు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.... భూములు కోల్పోయిన తమకు ప్రభుత్వం పరిహారం పెద్ద మొత్తంలో అందించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే తాము చాలా నష్టపోయామని ప్రభుత్వం అలస్యం చేయకుండా పరిహారం అందించాలని కోరారు. దీంతో స్పందించిన మంత్రి కేటీఆర్ సానూకులంగా స్పందించి అధికారులతో మాట్లాడి రైతులకు న్యాయం చేసే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో చందన్‌వెల్లి రైతులు ఉన్నారు.




## రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం రావడం ఖాయం

**-మాజీ ఎంపి జితేందర్ రెడ్డి**
**-సోము కేంద్రానిది...సోకు రాష్ట్రానిది**
**-బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి**

**మాడ్గుల ఫిబ్రవరి22,ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రజల సొమ్మును ముఖ్యమంత్రి కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ రూపంలో వివిధ రాష్ట్రాల్లో విచ్చలవిడిగా ఖర్చు పెట్టుటకు ప్రయత్నిస్తున్నారని మహబూబ్‌నగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు జితేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం కల్వకుర్తి నియోజకవర్గం మాడ్గుల మండల ఆర్కపల్లి గ్రామంలో జరిగిన ప్రజా గోస బిజెపి భరోసా స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారితో కలిసి జితేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును రెండు సంవత్సరాల్లో పూర్తి చేసి 20లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని ప్రకటించి నేటికి తొమ్మిది సంవత్సరాలు అవుతున్న ప్రాజెక్టు పూర్తి చేయలేని అసమర్థం సిఎం కెసిఆర్ అన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాలను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడం లేదని విమర్శించారు.అనంతరం తల్లోజు ఆచారి మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ సుకన్య సమృద్ధి యోజన పథకాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు.సిలిండర్‌పై రూ.280 ప్రతి లీటర్ పెట్రోల్‌పై రూ.38 వసూలు చేస్తున్న ఏకైక రాష్ట్ర తెలంగాణ అన్నారు.వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ గెలవబోతుందని ధీమా వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వ సొమ్ముతో రాష్ట్ర ప్రభుత్వం సోకులు పడుతుందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కాసుల వెంకటేష్, జిల్లా కార్యదర్శి దండు శ్రీనివాస్ గౌడ్,కమలేష్ శ్రీనివాస్,దుర్గామ్ రమేష్, మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పెద్దయ్య యాదవ్,బిజెపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీల ఆడిట్, స్త్రీనిధి రుణాల రికవరీపై వీడియో కాన్ఫరెన్స్

**- కలెక్టర్లతో మాట్లాడిన గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ**

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 22, (ప్రభాతవార్త) :**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో సోషల్ ఆడిటన పాదర్శకంగా నిర్వహించి పెండింగ్‌లు లేకుండా చూడాలని గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా సూచించారు. బుధవారం సామాజిక తనిఖీల ఆడిట్ పేరాలు, స్త్రీనిధి రుణాల రికవరీపై రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఆర్డీఓలతో సామాజిక తనిఖీ, అదేవిధంగా స్త్రీనిధి రుణాల రికవరీపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో సోషల్ ఆడిట్ పారదర్శకంగా నిర్వహించి పెండింగులు లేకుండా చూడాలని అన్నారు. ఏదైనా పెండింగ్ అంశాలు ఉంటే సంబంధిత సిబ్బందిపై వెంటనే శాఖపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు తెలిపారు. స్త్రీ నిధి కింద రికవరీ చేసే రుణాల శాతాన్ని పెంచాలని చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ హరీష్ మాట్లాడుతూ... రంగారెడ్డి జిల్లాలో మొత్తం 1025 సోషల్ ఆడిట్ ప్యారాలకు గాను 254 క్లోజ్ చేయడం జరిగిందని, మిగిలినవి వివిధ దశలలో ఉన్నాయని, వాటిపై చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. శ్రీ నిధి, సెర్ప్, గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా మంజూరు చేసిన లింకేజీ రుణాలను ఎంపీఏ లేకుండా వసూలు చేసి లక్ష్యాలు పూర్తి చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటామని కలెక్టర్ ప్రత్యేక కార్యదర్శికి తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుంచి గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ప్రభాకర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ హరీష్

## కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

కార్యాలయాలను దేవాలయాలుగా భావించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు.బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని మొదటి అంతస్తులో గల జిల్లా పంచాయతీ అధికారి కార్యాలాన్ని డిపిఓ తరుణ్ కుమార్‌తో కలిసి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉద్యోగులు ప్రతిరోజు ఇంట్లో కంటే ఎక్కువ సమయం కార్యాలయాల్లో కేటాయించడం జరుగుతుందని,కార్యాలయాలను మన ఇంటి లాగా భావించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయ పరిసరాలలో, మరుగుదొడ్లలో చేపడుతున్న పరిశుభ్రతను పరిశీలించారు.

## పదేళ్ల వ్యవధి దాటిన ఆధార్ కార్డులను అప్‌డేట్ చేసుకోవాలి : కలెక్టర్

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 22, (ప్రభాతవార్త) :**

పదేళ్ల వ్యవధి దాటిన ఆధార్ కార్డులను అప్‌డేట్ చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీష్ సూచించారు. ఈ విషయమై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వీలుగా, ఆధార్ ను అప్‌డేట్ చేసుకోవడం వల్ల అనేక రకాల ప్రయోజనాలు పొందవచ్చని అన్నారు. వివిధ ప్రభుత్వ పథకాలకు, బ్యాంకు సేవలకు ఆటంకాలు లేకుండా ఉండేందుకు గాను పదేళ్ల క్రితం ఆధార్ పొందిన ప్రతి ఒక్కరూ ప్రస్తుతం తప్పనిసరిగా నవీకరించుకోవాలని సూచించారు. బ్యాంకు ఖాతాలు తెరిచేందుకు, బ్యాంకు రుణాలు పొందేందుకు, ఉపకార వేతనాలకు ధరఖాస్తు చేసుకునేందుకు, ఆధాయ పన్ను రిటర్నులు దాఖలు చేసేందుకు, దేశ్యాప్తంగా ఏ ప్రాంతం నుంచి అయినా పొందేందుకు అప్‌డేట్ చేసుకున్న ఆధార్ ఉపయోగపడుతుందని వివరించారు. పేరు, పుట్టిన తేది, చిరునామా తదితర వివరాలతో కూడి ధృవీకరణ పత్రాలు సమర్పించి సమీపంలో గల ఆధార్ కేంద్రాలలో అప్‌డేట్ చేసుకోవాలని తెలిపారు. మై ఆధార్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా ఆధార్ అప్‌డేట్ చేసుకోవచ్చని అన్నారు. సందేహాలను నివృత్తి చేసుకునేందుకు 1947 నెంబర్‌కు కాల్ చేయవచ్చునని ఆయన పేర్కొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలి


మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్,పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య, డిఎంఅండ్‌హెచ్‌ఓ శ్రీనివాస్, తదితరులు

**..మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్**
**..కలెక్టరేట్‌లో కంటి వెలుగు శిబిరం ప్రారంభం**
**..ఉద్యోగులు అందరు పరీక్షలు చేయించుకోవాలి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని, కలెక్టరేట్‌లో ప్రారంభించిన కంటి వెలుగు శిబిరంలో ఉద్యోగులు,సిబ్బంది అందరు కూడ కంటి పరీక్షలు చేయించుకోవాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ సూచించారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో కంటి వెలుగు శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగ కలెక్టర్ అమోయ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో ప్రధానంగ కంటికి సంబంధించిన ఇబ్బందులు లేకుండ ఉండటానికి ప్రతి ఒక్కరు కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. కంటి వెలుగులో వైద్యులు పరీక్షలు నిర్వహించటంతో పాటు అవసరం ఉన్న వారికి కళ్లఅద్దాలు కూడ అందిస్తున్నట్లు, మరి కొందరికి అవసరం ఉన్న వారికి కళ్ల అద్దాలు తెప్పించి ఇవ్వటం జరుగుతుందన్నారు. జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతుందన్నారు.కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన శిబిరంలో కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తున్న జిల్లా స్థాయి అధికారులతో పాటు అధికారులు, సిబ్బంది అందరు కూడ కంటి పరీక్షలు చేయించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఉద్యోగుల కోసం ప్రత్యేకంగ కలెక్టరేట్ శిబిరం ఏర్పాటు చేయటం జరిగిందని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిఎం అండ్ హెచ్‌ఓ కార్యాలయంలో జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

జిల్లా కలెక్టరేట్‌లోని డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశం జరిగింది. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని డిఎంఅండ్‌హెచ్ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశం జరిగింది. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో ఆల్ట్రా సోనోగ్రఫీ కేంద్రాలు,జన్యు సలహా కేంద్రాలు, జన్యు ప్రయోగశాలల స్థాపన కోసం ధరఖాస్తు చేసుకున్న సంస్థల ఆమోదం కోసం జిల్లా సమావేశం (డిఎల్ఎసి) సమావేశం నిర్వహించారు. పిసిపిఎన్‌డిటి చట్టం ప్రకారం ఇమేజింగ్ కేంద్రాలు, ఇప్పటికే ఉన్న కేంద్రాల పునరుద్దరణల కోసం పిసిఅండ్ పిఎన్‌డిటి చట్టం ఖచ్చితమైన అమలు కోసం కార్యాచరణ ప్రణాళికను చర్చించామన్నారు. జిల్లా స్థాయి సలహా కమిటీలో 23సంస్థలను తాజా పునరుద్దరణకు సంబంధించి చర్చించి ఆమోధించటం జరిగిందన్నారు. సభ్యుల నుంచి ప్రీ కాన్సెప్షన్, ప్రీ నేటల్ దయాగ్నోస్టిక్ టెక్నిక్స్ (లింగ ఎంపిక నిషేదం) చట్టం 1994 ప్రకారం 1996ని సమర్ధవంతంగ అమలు చేయటానికి విలువైన సలహాలను అందజేయటం జరిగిందన్నారు. ఈ కమిటీలో సభ్యురాలు గైనకాలజిస్ట్ డాక్టర్ స్వర్ణలత, సభ్యులు శిశువైద్యుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్,సభ్యులు రాఘవేందర్, డిప్యూటీ జిల్లా విస్తరణ, మీడియా అధికారి సభ్యులు వేణుగోపాల్‌రెడ్డిలు పాల్గొన్నారు.



.మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో జరిగిన జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశం దృశ్యం

## ఆర్టీసీ బస్సు డిసిఎం ఢీ

**-ప్రయాణీకులకు గాయాలు**
**-డ్రైవర్ పరిస్థితి విషమం..ఆసుపత్రికి తరలింపు**

**నందిగామ ఫిబ్రవరి22,ప్రభాతవార్త :**

నందిగామ మండల కేంద్రంలోని 44వ.బైపాస్ జాతీయ రహదారిపై బుధవారం ఉదయం ఆర్టీసీ బస్సు డిసిఎంను ఢీకొట్టిన దుర్ఘటనలో ఇరువై మందికి పైగా ప్రయాణికులు గాయపడ్డారు.వనపర్తి డిపోకు చెందిన ఆర్టీసి ఎక్స్‌ప్రెస్ బస్సు హైదరాబాద్ నుండి వనపర్తి వెళ్తుండగా మార్గమధ్యలో నందిగామ వద్ద ముందువెళ్తున్న డిసిఎంను ఢీకొట్టిందని ప్రయాణికులు చెప్పారు.ఆర్టీసీ డ్రైవర్ ముందు వెళ్తన్న డిసిఎంను చూడకుండా నిర్లక్ష్యంగా బస్సును నడపడంతోనే ప్రమాదం సంభవించిందని అక్కడున్న ప్రత్యక్ష సాక్షులు బాహటంగా విచారం వెలిబుచ్చారు.ఈ ప్రమాదంలో ఆర్టీసి బస్సు ముందు భాగం పూర్తిగా నుజ్జునుజై ప్రయాణీకులకు గాయాలైయ్యాయి.డ్రైవర్‌కు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన క్షేతగాత్రులను అంబులెన్స్‌లో షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రమాదంతో జాతీయ రహదారిపై వాహనాలు నిలిచిపోవడంతో షాద్‌నగర్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీశైలం నేతృత్వంలో నందిగామ పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.గాయపడిన ప్రయాణికుల వివరాలు తెలియాల్సి ఉంది.ఈ సంఘటనపై నందిగామ పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.


డిసిఎంను ఢీకొన్న ప్రమాదంలో నుజునుజైన ఆర్టీసీ బస్సు మందుభాగం


ప్రమాదంలో గాయపడిన ప్రయాణీకులు రోధిస్తున్న దృశ్యం

## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి


శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ ఛైర్మెన్

**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని శంకర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ మారేపల్లి పాపారావు, పీఏసీఎస్ ఛైర్మెన్ బద్దం శశిదర్‌రెడ్డిలు తెలిపారు. బుధవారం శంకర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాంలో శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... సీఎం కేసీఆర్ రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటున్నారని గుర్తు చేశారు. రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయడానికి ప్రతి సీజన్‌లో ఆయా పంటలు రైతులు అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారన్నారు. రైతులు దళారుల బారిన పడకుండా ప్రభుత్వం శంకర్‌పల్లిలో ఏర్పాటు చేసిన శనగల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకుని తాము పండించిన శనగలను కోనుగోలు కేంద్రంలో విక్రయించాలన్నారు. క్వింటాలు శనగలను ప్రభుత్వం రూ.5335 కొనుగోలు చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మెన్ వెంకట్‌రాంరెడ్డి, రంగారెడ్డి, వికారాబాద్ మేనేజర్ మీనా, జిల్లా డీసీఎంఎస్ రాజు, మండల వ్యవసాయాధికారి సురేష్‌బాబు, ఏఈవోలు తదితరులు ఉన్నారు.

## ముస్లింల షాదీఖానాకు భూమి కేటాయించాలని మంత్రికి వినతి

**ఘట్‌కేసర్, ఫి బ్రవరి 22, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్‌లో ముస్లీంలకు షాదీఖానా నిర్మించుకోవడానికి ఎకరం ప్రభుత్వభూమిని కేటాయించాలని రాష్ట్రకార్మికశాఖ మంత్రి మల్లారెడ్డికి విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ ముల్లి పావనియాదవ్, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో మంత్రి నివాసానికి వెళ్లి వినతిపత్రం అందజేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్ సర్వేనంబర్ 152లోని ప్రభుత్వభూమిలో ఎకరం భూమిని ముస్లీంల సామాజిక భవనానికి కేటాయించాలని వారు కోరారు. దీనిపై స్పందించిన మంత్రి జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి మంజూరు చూయించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో కీసరగుట్ట ట్రస్ట్‌బోర్డు డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, మజీదు కమిటీ అధ్యక్షులు అబ్దుల్‌అజీజ్, నాయకులు ఉట్కూరి అశోక్‌గౌడ్‌లు ఉన్నారు.


మంత్రి మల్లారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## పార్టీ నుంచి బహిష్కరిస్తూ కొల్తూర్ గ్రామ కాంగ్రెస్ కమిటీ తీర్మానం

**పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్నారన్న ఆరోపణలతో సంతోష్‌రెడ్డిపై వేటు..?**



కొల్తూర్ గ్రామ కాంగ్రెస్ కమిటీ తీర్మాణం పత్రాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్‌కు అందజేసిన గ్రామ,మండల నాయకుల దృశ్యం

**శామీర్‌పేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

కొల్తూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు పి.సంతోష్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగ కార్యకలాపాలకు పాల్పడినందుకు గాను కొల్తూర్ గ్రామ కాంగ్రెస్ కమిటీ సమావేశంలో సంతోష్‌రెడ్డిని పార్టీ నుంచి బహిష్కరిస్తూ ఏకగ్రీవంగ తీర్మాణం చేసి మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్‌కు అందజేసినట్లు కొల్తూర్ గ్రామ అధ్యక్షులు పి.నర్సింహ్మారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మూడుచింతలపల్లి మండలం కొల్తూర్ గ్రామ కాంగ్రెస్ కమిటీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్‌లో ఉంటూ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారికే మోసం చేయటాన్ని ఈ విషయాన్ని తీవ్రంగ పరిగణించినట్లు తెలిపారు. దీనిలో కొల్తూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పి.సంతోష్‌రెడ్డి ఇటీవల గ్రామ ఉపసర్పంచు అవిశ్వాసం విషయంలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఇటీవలి వరకు ఉన్న ఉపసర్పంచు పి.జైపాల్‌రెడ్డి (కాంగ్రెస్)కి వ్యతిరేకంగ బిఆర్ఎస్ పార్టీ వారితో చేతులు కలిపి వారికి అనుకూలంగ పనిచేశారని, కాంగ్రెస్ పార్టీకి మోసం చేశారని భావిస్తూ పార్టీకి వ్యతిరేకంగ పనిచేశారని భావిస్తూ గ్రామ కాంగ్రెస్ కమిటీ సమావేశంలో సంతోష్‌రెడ్డిని బహిష్కరిస్తూ ఏకగ్రీవంగ తీర్మాణం చేశామని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. కొల్తూర్ గ్రామ కాంగ్రెస్ కమిటీలో నాయకులు చేసిన తీర్మాణంను మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్‌కు నివేధికను అందజేశామని పార్టీ నాయకులు పేర్కొన్నారు. దీనిలో కొల్తూర్ గ్రామ సర్పంచు నల్ల శిల్పయాదగిరి, మండల వైస్‌ఎంపిపి ఎం.శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు పి.జైపాల్‌రెడ్డి, మాజీ ఎంపిటిసిలు పి.అనంతరెడ్డి, బి.వెంకటేశ, వార్డు సభ్యులు యు.సురేశ్, నాలుక మల్లేశ్, ఎం.సుధాకర్‌రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలి

**..టిపిసిసి కిసాన్‌సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి**



మజీద్‌పూర్‌లో శామీర్‌పేట మండల కాంగ్రెస్ సమావేశంలో మాట్లాడుతున్న టిపిసిసి కిసాన్‌సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వేణుగోపాల్‌రెడ్డి,పాల్గొన్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, నాయకులు

**శామీర్‌పేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయటానికి పార్టీ నాయకులు కృషి చేయాలని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేకతీరును ప్రజలకు వివరించాలని టిపిసిసి కిసాన్‌సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వేణుగోపాల్‌రెడ్డి సూచించారు. బుధవారం శామీర్‌పేట మండల కాంగ్రెస్ సమావేశం మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్ అధ్యతన జరిగింది. దీనిలో ప్రధానంగ హాథ్‌సే హాథ్ జోడో కార్యక్రమంపై పార్టీ నాయకులు సమీక్ష సమావేశం నిర్వహించారు. టిపిసిసి అధ్యక్షులు,ఎంపి ఎ.రేవంత్‌రెడ్డి సూచనల ప్రకారం పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయటానికి పార్టీ నాయకులు కృషి చేయాల్సిన అవసరం ఉందని జి.వేణుగోపాల్‌రెడ్డి పార్టీ నాయకులకు సూచించారు. త్వరలో కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర కార్యక్రమం ఉంటుందని పార్టీ నాయకులు సిద్దంగ ఉండాలన్నారు. ఈ సమావేశంలో వారితో పాటు మండల కాంగ్రెస్ నాయకులు ఎం.మహేందర్‌యాదవ్, తుంకి మల్లేశ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్‌రెడ్డి, బిసిసెల్ అధ్యక్షులు ఎ.భాస్కర్‌గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఊరడి వెంకటేశ, మండల కాంగ్రెస్ నాయకులు షఫీ, జశ్వంత్‌రెడ్డి, కృష్ణ, బాల్‌రాజ్‌గౌడ్, రాజయ్య, యాదగిరిగౌడ్, అంజనేయులు, రెడ్డి, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి



కొండాపూర్ విజ్ఞాన్ కళాశాలలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఐటీ నిపుణులు, అధ్యాపకులు, విద్యార్థినులు

**ఘట్‌కేసర్, ఫి బ్రవరి 22, ప్రభాతవార్త:**

విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఐసిటీ అకాడమీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బి.గోపాల్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లోని విజ్ఞాన్ మహిళా కళాశాలలో బుధవారం హనీవెల్ సంస్థ సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా ఐసిటీ అకాడమీ సహకారంతో స్కిల్ డవలప్‌మెంట్ కార్యక్రమం ప్రారంభించింది. 'ఎడబ్ల్యుఎస్ క్లౌడ్' అనే అంశంపై ఇక్కడ రెండు వారాల పాటు మహిళా సాధికారతపై అవగాహన కల్పిస్తున్నారు. ఐసిటీ అకాడమీ హెడ్ బి.గోపాల్ ముఖ్యఅతిధిగా విచ్చేసి నైపుణ్య శిక్షణా తరగతులను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఐసిటీ అకాడమీ రిలేషన్‌షిప్ మేనేజర్ ఎస్.కె.గౌస్‌పాషా హజరై విద్యార్థులకు పలు అంశాలపై వివరించారు. ఐటీ కంపెనీ, అకాడమిక్ మధ్య ఉన్న వ్యత్యాసాన్ని పూరించడానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అవశ్యకతపై వారు వివరించారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ జి.డాక్టర్ అప్పారావునాయుడు అతిధులను శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో పలు విభాగాధిపతులు ఎం.పరిమళ, పి.హరికృష్ణ, బి.పిజిక్, ఆర్.శ్రీధర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

### లాల్‌గడిమలక్‌పేట్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**శామీర్‌పేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

శామీర్‌పేట మండలంలోని లాల్‌గడిమలక్‌పేట్ గ్రామ సమీపంలోని మల్లన్న గుడి చేరువలో ఒక గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతదేహం పడి ఉండటాన్ని స్థానికులు గుర్తించినట్లు శామీర్‌పేట పోలీసులు పేర్కొన్నారు. బుధవారం పోలీసుల కథనం ప్రకారం శామీర్‌పేట మండలంలోని లాల్‌గడిమలక్‌పేట్‌లోని మల్లన్న గుడి సమీపంలో గుర్తు తెలియని ఓ వ్యక్తి సుమారు 55నుంచి 60ఏళ్ల మధ్య వయస్సు కల్గి ఉన్న వ్యక్తి మృతదేహం పడి ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఇటీవలనే చనిపోయి ఉంటాడని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే మృతిచెందిన వ్యక్తి తెల్లని షర్టు, బూడిద రంగు ప్యాంటు, నలుపు రంగు చారలు గల టవలు కల్గి ఉన్నట్లు తెలిపారు. గుర్తించిన వారు ఉంటే ఆచూకి తెలిసిన వారు వెంటనే శామీర్‌పేట పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రభుత్వభూమిలో నిర్మాణంపై కేసు నమోదు

**-ఐదుగురు రిమాండ్: సీఐ**

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** ప్రభుత్వభూమి ఆక్రమించి నిర్మాణం చేపడుతున్న ఐదుగురిని అరెస్ట్ చేసి బుధవారం రిమాండ్‌కు తరలించినట్లు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ వి.అశోక్‌రెడ్డి తెలిపారు. పోచారం మున్సిపల్ అన్నోజీగూడ సర్వేనంబర్ 3/1లోని ప్రభుత్వభూమిని ఆక్రమించి 300 గజాల స్థలంలో గది నిర్మిస్తున్నారని పోచారం మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ సహాయకులు(టిపిఎస్) వి.రామ్‌కమల్ ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసి విచారణ జరిపి నిందితులను అరెస్ట్ చేశామని పేర్కొన్నారు. ఈకేసులో కంబ్లీ శంకర్, కంబ్లీ బాలాజీ, మొడికె బీమా, కడెం రాజు, శా ంభలను అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు సీఐ అశోక్‌రెడ్డి తెలిపారు.

# ఘనంగా ఉమామహేశ్వరస్వామి రథోత్సవం



అంగడికిష్టాపూర్‌లో ఉమామహేశ్వరస్వామి రథోత్సవం దృశ్యం

**మర్కుక్, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని అంగడికిష్టాపూర్‌లోగల శ్రీ ఉమామహేశ్వరస్వామి రథోత్సవం బుధవారం ఉదయం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో శివపార్వతులకు విశేష పూజలు, హోమాలు నిర్వహించి వేద పండితుల మంత్రోశ్చంణలు, భాజాభజంత్రీల మధ్య శివపార్వతుల విగ్రహాలను రథంపై ఉంచి పురవీధులగుండా శివ నామ స్మరణతో జయజయ ధ్వానాల మధ్య రథం ముందుకు సాగింది. రథం లాగడానికి భక్తులు పోటీపడ్డారు. ఇదిలాఉండగా మండల విద్యాధికారి ఉదయ భాస్కర్‌రెడ్డి, పిఆర్‌టియు మండల అధ్యక్షుడు రామ కృష్ణారెడ్డి ఉమామహేశ్వరస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక సర్పంచ్ లక్ష్మిరాములుగౌడ్, ఎంపిటిసి గోలి నరేందర్, ప్రధానఅర్చకులు వెంకటనర్సింహశర్మ మాట్లాడుతూ శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా ఐదురోజులపాటు ఉమామహేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. బ్రహ్మోత్సవాలు అప్పటి ప్రభుత్వాలు ఆలయానికి ఇచ్చిన భూములపై వచ్చే డబ్బులతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బల్లి శ్రీనివాస్‌గుప్త, ఉపసర్పంచ్ కొండల్‌రెడ్డి, జిహెచ్ఎంసి కార్పొరేటర్ రజిత శ్రీనివాస్, గ్రామస్తులు యాదవరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ర్యాకల నర్సింలు, బొగ్గుల చంద్రం, గడీల చంద్రం, ఆంజనేయులు, లక్ష్మయ్య, స్టార్ యూత్ సేవాదళ్ సభ్యులు మహిపాల్‌రెడ్డి, రుక్మారెడ్డి, రాముగౌడ్, సురేష్‌గౌడ్, చారి, శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తున్న విద్యార్థులు

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**నంగునూర్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. బుధవారం మండల పరిధిలోని మగ్దుంపూర్ ప్రాథమిక పాఠశాలలో అలాగే రాజగోపాల్‌పేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఎంఈవోగా సాత్విక, ప్రధానోపాధ్యాయులుగా రేణుక, హేమచందర్ వ్యవహరించారు. రాజగోపాల్‌పేటలో కలెక్టర్‌గా సంజన, డీఈవోగా సాహిత్య, డిప్యూటి డీఈఓగా సుశాంత్, ఎంఈవోగా గాయత్రి, ప్రధానోపాధ్యాయులుగా మౌనిక, ప్రధానోపాధ్యాయులుగా సాయికృష్ణలు వ్యవహరించారు. కార్యక్రమం లో అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

**ఐనాపూర్‌లో...**

కొమరవెల్లి మండల పరిధిలోని ఐనాపూర్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు చక్కటి విద్య బోధన చేశారు. ఎంఈవోగా మాన్విత్, ప్రధానోపాధ్యాయులుగా భార్గవి, పిఈటిగా సాయికృష్ణ, సైన్స్ ఉపాధ్యాయులుగా సతీష్‌లు వ్యవహరించారు. కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు స్వరూపరాణి, ఉపాధ్యాయులు రాధాభాయ్, కళ్యాణి, సర్పంచ్ చెరుకు రమణారెడ్డి, మాజీ సర ్పంచ్ కృష్ణగౌడ్, మెరుగు నరేష్, జైన నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## 26న ఏడుపాయలలో నాట్య కళా ప్రదర్శన

**-ఆలయ కమిటీ చైర్మన్, ఈఓ**

**పాపన్నపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** మండలంలోని ఏడుపాయల వనదూర్గ భవాని మాత ఆలయంలో ఈ నెల 26వ తేదీన శ్రీదేవి నృత్యాలయ ఆధ్వర్యంలో నాట్య కళా ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి చైర్మన్ బాలాగౌడ్, ఇఓ సార శ్రీనివాస్‌లు తెలిపారు. ఆలయ ఆవరణలో నిర్వహించే కళా ప్రదర్శన కార్యక్రమాన్ని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖామాత్యులు మంత్రి తన్నీరు హరీష్‌రావు, మెదక్ ఎంపి ప్రభాకర్‌రెడ్డి, మెదక్, నర్సాపూర్ శాసన సభ్యులు పద్మాదేవేందర్‌రెడ్డి, మదన్‌రెడ్డి, మహిళా కమీషన్ చైర్మన్ సునితా లక్ష్మారెడ్డిలు ప్రారంభించనున్నట్లు వారు పేర్కొన్నారు. కళాప్రదర్శనను తిలకించేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని వారు సూచించారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

**మర్కుక్, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని చేబర్తి గ్రామానికి చెందిన కమ్మరి పుష్పమ్మ(65) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, వైస్ ఎంపిపి మంద బాల్‌రెడ్డి, సర్పంచ్ అశోక్, గణేష్‌పల్లి సర్పంచ్ మంజులశ్రీరాములు బాధిత కుటుంబాన్ని బుధవారం పరామర్శించారు. వీరితోపాటు ఉపసర్పంచ్ స్వామి, రైతు కమిటీ కో-ఆర్డినేటర్ జాలని బాల్‌నర్సయ్య, ఆత్మ డైరెక్టర్ రాములుగౌడ్, కుమార్ ఉన్నారు.

## బలహీన వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

**ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి**

**కౌడిపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** పేద, బహీన వర్గాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయని ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని రాయలపూర్‌లో రూ.70లక్షలతో నిర్మాణం చేపట్టిన సిసి రోడ్డును ప్రారంభించడంతో గ్రామంలో ఎస్సిల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన పోచమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. రూ.20 లక్షలతో మంజూరైన నూతన గ్రామపంచాయతీ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో మదన్‌రెడ్డి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ పేదబడుగు బలహీనవర్గాల అభివృద్ధికి ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రగౌడ్,ఎంపిపి రాజు, రైలాపూర్ సర్పంచ్ షేకులు యాదవ్, నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నయీముద్దీన్ రాయిలాపూర్ ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి , నాగ్సన్పల్లి సర్పంచ్ ఎల్లం ఎంపిటీసల ఫోరం అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్లు, బాటిల్స్ వాడితే జరిమానా

**అల్లాదుర్గం, ఫిబ్రవరి22 ప్రభాతవార్త:**

మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలో ప్లాస్టిక్ కవర్లు, బాటిల్స్ వాడితే రూ. 1000 జరిమానా వేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డీపీవో కార్యాలయం నుండి ఎంపీడీవోలకు ఆదేశాలు జారీ అయ్యా యి. సర్పంచులు తగిన చర్యలు తీసుకోవాలని, చిల్లర కొట్లు, చికెన్ సెం టర్ల వద్ద, కల్లు కాంపౌండ్‌ల వద్ద ప్లాస్టిక్ కవర్లు, బాటిల్స్ వాడితే రూ. 1000 జరిమానా వేయడం జరుగుతుందన్నారు. సర్పంచులు గ్రామాల్లో చాటింపు వేయించి గ్రామస్థులకు తెలియజేయాలని సూచనలు జారీ చేశా రు. గ్రామాల్లో ప్లాస్టిక్ వాడే వారు రోడ్లపైన, మురికి కాలువల్లో వేయరా దని, వేస్తే ప్రభుత్వ పరంగా జరిమానా వేసి వారిపై చర్యలు తీసుకోబ డునని డీపీవో కార్యాలయం ద్వారా ఆదేశాలు జారీ చేశారు.

### వినియోగదారులకు సహాయపడడమే తమ లక్ష్యం

నాగారం ఫిబ్రవరి22,ప్రభాతవార్త : అమేజాన్ ఫ్యాషన్ ద ప్లస్ షాప్ ప్రారంభోత్సవాన్ని ప్రకటించింది.కొత్తగా రూపొందించబడిన స్టోర్ ప్రముఖ బ్రాండ్స్ నుండి ప్లస్ సైజ్ దుస్తులను అందిస్తోంది.ఫ్యాషన్‌లో సమీకృతాన్ని సంబరం చేస్తూ ద ప్లస్ షాప్ తమ ఒంపుసొంపులను గర్వంగా ప్రదర్శించడంలో తమకు సహాయపడే రూపాన్ని సులభంగా కనుగొనడంలో సహాయపడుతుంది.స్టోర్ 22 ఫిబ్రవరి నుండి అందుబాటులో ఉండిఉత్తమమైనవి మరియు ఆధునిక పీస్‌లను2-8 సైజ్‌ల లో స్టోర్‌లో అందచేస్తుంది.ద ప్లస్ షాప్‌లో 450 బ్రాండ్స్‌కు చెందిన 6లక్షలకు పైగా ఉత్పత్తుల ప్రదర్శనతో ప్లస్ -సైజ్ కస్టమర్స్ కోసం కొత్త గమ్యస్థానాన్ని చేసింది. హాటెస్ట్ ట్రెండ్స్‌లో నిపుణుల సలహా పొందండి మరియు తాము అత్యంత ప్రేమించే బ్రాండ్స్‌పూ ప్రముఖ డీల్స్ కూడా అన్ని ఒకే గమ్యస్థానంలో కనుగొనవ్చని వెల్లడించింది.



మాట్లాడుతున్న ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ

## ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించాలి

**-మండల పరిషత్ అధ్యక్షుడు కల్లూరి హరికృష్ణ**

**శివ్వంపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** అడవుల పరిరక్షణవల్ల పర్యావరణం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని, పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని శివ్వంపేట మండల పరిషత్ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ అన్నారు. వాతావరణం పునరుద్ధరణ, జీవనోపాధి అనే అంశంపై మండల పరిధిలోని దొంతి, మగ్ధుంపూర్ పరిధిలో గల రైతు వేదికలో అటవీ శాఖ ఆధ్వర్యంలో రైతులకు, విద్యార్థులకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా అటవీ శాఖ అధికారితో పాటు ఎంపీపీ కల్లూరి హరికృష్ణ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ కల్లూరి హరికృష్ణ మాట్లడుతూ అటవీ అభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రమంతటా ప్రభుత్వం పర్యావరణం కోసం దశల వారిగా చర్యలు తీసుకుంటున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అడవులను రిక్షిస్తేనే వర్షాలు బాగా కురవడమే కాకుండా మానవ మనుగడ సాధ్యమవుతుందని హరికృష్ణ అభిప్రాయపడ్డారు. హరితహారం కార్యక్రమం కూడా శివ్వంపేట మండలంలో వంద శాతం విజయవమైందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్‌వో రవి ప్రసాద్, నర్సాపూర్ రేంజ్ అధికారి అంబర్‌సింగ్, రవిప్రసాద్, రామ్మోహన్, వీవీ. హరిప్రసాద్, మూర్తి, దొంతి సర్పంచి ఫణిశాంక్ శర్మ, ఎంపీటీసీ సభ్యులు కోదాస్ లక్ష్మీకుమార్, మండల కోఆప్షన్ సభ్యులు లాయక్, ఉప సర్పంచి సత్యనారాయణ, ఆత్మ కమిటీ డైరెక్టర్ లక్ష్మీ ముత్యాలు, గ్రామ పంచాయితీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉంటారు.

### ప్రతి ఒక్కరూ సమాజానికి సహకారం అందించాలి

**సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** స్వర్గీయ కల్వకుంట్ల రంగారావు పేరున కెఆర్ఆర్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి సమాజ సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని కెఆర్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాక అధ్యక్షులు కల్వకుంట్ల వంశీధర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం కల్వకుంట్ల రంగారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 420 మంది విద్యార్థులకు క్రీడా సామాగ్రి, క్రీడ దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ తాను సైతం ఇదే పాఠశాలలో చదువుకున్నానని పూర్వ విద్యార్థిగా విద్యార్థులకు తన వంతు సహాయంగా ఈ సామాగ్రిని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సమాజంలో ఉన్నత స్థాయిలోకి ఎదిగిన ప్రతి ఒక్కరూ సమాజానికి తన వంతు సహకారం అందించాలన్నారు. విద్యార్థులు క్రమ శిక్షణ పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థిగా భవిష్యత్‌లో పాఠశాలకు మరిన్ని సేవ కార్యక్రమాలు చేపడుతానని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సుందర్, పూర్ణిమ ఎల్లం యాదవ్, కొండం రాజ్‌కుమార్, పబ్బోజి దయాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భగవంతయ్య, ఇంచార్జి హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### పేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**నంగునూర్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గట్లమల్యాల గ్రామానికి చెందిన నిరుపేద వివాహ నిమిత్తం రాష్ట్ర అయిల్‌ఫామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి ఈ విషయాన్ని మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకెళ్లడంతో మంత్రి సూచన మేరకు రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని బుధవారం అందించారు. అలాగే మండల వైస్ ఎంపిపి రేణుక వేణుగోపాల్‌చారి రూ.4 వేలు, మాజీ సర్పంచ్ లావుడియా వీర నాయక్ ఒక క్వింటాల్ బియ్యం అందించారు. కార్యక్రమంలో ఎర్రబాబు, మాజీ ఉప సర్పంచ్ తిరుపతి, నాయకులు చిలక వెంకటయ్య, రవి, శ్రీనివాస్, ప్రభాకర్, మల్లేశం, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

### బియ్యం అందజేత

**మిరుదొడ్డి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** మండల పరిధిలోని నూతన వధువు వివాహ నిమిత్తం దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఆదేశాలమేరకు బిజెపి మండల అధ్యక్షులు దేవరాజు ఆధ్వర్యంలో బుధవారం క్వింటాల్ బియ్యం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మల్లేశం, శ్రీనివాస్, స్వామి, నందు, రాములు, సంజీవ్, రాజు, కుమార్, మహేష్, యాదగిరి పాల్గొన్నారు.

**బాధిత కుటుంబాలకు బియ్యం అందజేత**

మెదక్ ఎంపి, బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్‌రెడ్డి అదేశాల మేరకు మండల పరిధిలోని మోతే గ్రామ సర్పంచ్ కాలేరు శ్రీనివాస్ చేతుల మీదుగా బాధిత కుటుంబీకులకు బుధవారం బియ్యం అందజేశారు. ఎల్లయ్య, బిక్షపతిలు గత కొద్ది రోజుల క్రితం చనిపోవడంతో ఒక్కొక్క కుటుంబానికి 50 కిలలో చొప్పున క్వింటాల్ బియ్యం అందజేశారు. కార్యక్రమంలో రాజేశ్వర్, యాదయ్య, రవి, రంజిత్, నరేష్‌రెడ్డి, చంద్రం, భాస్కర్, పాల్గొన్నారు.

### ఉద్యోగస్తులకు సరసమైన స్థాయిలో అందించడమే లక్ష్యం

శామీర్ పేట ఫిబ్రవరి22,ప్రభాతవార్త : అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఎలక్ట్రిక్ వాహనం బ్రాండ్ ఒకాయ ఈవి కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్ ఫాస్ట్ ఎఫ్2ఎఫ్‌ని ఆవిష్కరించింది.ఒక్కసారి ఛార్జీ చేసే 70-80 కిమీల యొక్క విశేషమైన పరిధి మరియు లోడ్‌పై ఆధారపడి 55 కిమీ/గం గరిష్ట వేగంతో ,ఇది సిటీ రైడ్‌లకు అనువైనది,ఒకాయ ఫాస్ట్ ఎఫ్2ఎఫ్ నమ్మదగిన సరసమైన మరియు ఆహ్లాదరకమైన సిటీ స్కూటర్ కోసం వెతుకుతున్న వారి కోసం రూపొందించబడిందని వినియోగదాల అంచనాలకు మించి ఉంటుందని యువ ఉద్యోగస్తులు గృహస్తులను లక్ష్యంగా చేసుకుని సరసమైన స్థాయిలో ఎలక్ట్రిక్ స్కూటర్‌ను అందించాలని ఒకాయ లక్ష్యంగా పెట్టుకుందని వెల్లడించింది.

### తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వండి

**రాయపోల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక అవకాశం ఇవ్వాలని ఆ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కోరారు. బుధవారం రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిఎం కెసిఆర్ గత ఎన్నికల్లో దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని, దళితుడినే ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి మోసం చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బెల్టుషాపులను రద్దు చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, భూమి ఉన్న రైతులతో పాటు కౌలురైతులకు ఏడాదికి రూ. 15 వేలు, భూమి లేని రైతులకు ఉపాధి కూలీలకు ప్రతి ఏటా రూ. 12 వేలు అందిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రైతుల జీవితాల్లో వెలుగులు నిండుతయని తెలిపారు. కేంద్ర, రాష్ట్రా ప్రభుత్వాల వ్యతిరేక విధానాలతో ప్రజలు విసిగిపోయారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కర్నాల శ్రీనివాస్, ఐలపురం కనకయ్య, సుధాకర్, పడాల రాములు,పడాల మల్లేశం, మద్దెల స్వామి, లాలు, కృష్ణాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీకి కరెంట్ తొలగింపు

**-ఎంపిపి, సర్పంచ్ బైఠాయింపు**



ఘణాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం మెట్లపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్ గోపాల్‌రెడ్డి తదితరులు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్ గ్రామపంచాయతీ కారా ్యలయానికి విద్యుత్ అధికారులు కరెంట్ సరఫరా తొలగించారు. విద్యుత్ బిల్లు చెల్లించలేదంటూ సిబ్బంది వచ్చి కార్యాలయానికి కరెంట్‌ను కట్ చేసి వెళ్లిపోయారు. ఈవిషయం తెలుసుకున్న ఘట్‌కేసర్ ఎంపిపి వై.సుదర్శన్‌రెడ్డి ఘణాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయానికి చేరుకొని కరెంట్ తొలగింపుపై ఆరాతీశారు. ఎస్‌పిడిసిఎల్ ఎస్ఈకి ఫోన్ చేసి మాట్లాడుతూ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఎంపిపి సుదర ్శన్‌రెడ్డి, సర్పంచ్ గోపాల్‌రెడ్డిలు పంచాయతీ కార్యాలయం మెట్లపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. పంచాయతీ కరెంట్ బిల్లు ఎస్‌టిఓ ద్వారా చెల్లిస్తున్నామని ఎస్‌పిడిఎస్ఎల్ ఖాతాలోకి జమకాలేదంటూ సరఫరా తొలగించడం తగదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేస్తుందని ప్రజాప్రతినిధులకు ప్రజల నుంచి ఇబ్బందులు తప్పడం లేదన్నారు. దేశంలో తెలంగాణ ధనిక, ఆదర్శ రాష్ట్రమంటూ గొప్పలు చెబుతున్నారని కరెంట్‌బిల్లులు, సిబ్బంది వేతనాలు చెల్లించలేని దయనీయస్థితిలో పంచాయతీలు కొట్టుమిట్టాడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్, పిఆర్, ఆర్‌డీ శాఖ మంత్రి దయాకర్‌రావులు స్థానిక సంస్థల పరిస్థతిని తెలుసుకొని మాట్లాడాలని ప్రజలు చెల్లించిన ఇంటిపన్నులతో పంచాయతీల్లో సిబ్బంది వేతనాలు, కరెంట్ బిల్లులు చెల్లిస్తున్నారని విమర్శించారు. మంత్రి మల్లారెడ్డి పంచాయతీల నిర్వహణపై అవగాహన తెచ్చుకొని అవాస్తవాలు మాని నిధులు మంజూరు చేసేలా శ్రద్ద చూపాలని వారు హితవుపలికారు. మాజీ ఉపసర్పంచ్ వేముల సత్తయ్యగౌడ్, నాయకులు వేముల మహేశ్వర్‌గౌడ్, సిబ్బంది ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని కాపాడాలి

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి ఇమామ్(అత్తు)**

**సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :**

కబ్జాకు గురువుతున్న ప్రభుత్వ పాఠశాల స్థలా లను కాపాడాల్సిన బాధ్యత విద్యాశాఖ అధికారు లపై ఎంతైనా ఉందని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సిద్దిపేట పట్టణం లోని బాలాజీ గార్డెన్ ఆనుకొని ఉన్న ముదిరాజ్ భవన్ పక్కన ఇందిరానగర్ కాలనీలో ఎంపిపి పాఠశాల కొన్ని నెలలు మూసివేశారు. పాఠశాల భవనా నికి ఆనుకొని ముదిరాజ్ సంఘం భవన నిర్మాణం పనులు జరుగుతున్నాయన్నారు. ఇదే అదునుగా భావించిన కొందరూ రాజకీయ నాయకుల అండతో ప్రభుత్వ పాఠశాలకు చెందిన స్థలాన్ని ముదిరాజ్ సంఘందేనని గోడలపై రాశారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలకు చెందిన ప్రభుత్వ స్థలంలో సంఘం నిర్మాణం ఎలా చేపడుతారని ప్రశ్నించారు. పాఠశాలకు చెందిన ప్రభుత్వ స్థలాన్ని ఓ కులసంఘానికి ఏలా కేటాయిస్తారని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు విద్యాశాఖ అధికారులు స్పందించి మూసి వేసిన స్కూల్‌ను తిరిగి తెరిపించి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని కోరారు. పాఠశాలకు చెందిన ప్రభుత్వ స్థలానికి కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో అందోళనలు చేస్తామన్నారు.

### మూగజీవాలకు నట్టల నివారణ మాత్రల పంపిణీ

**బెజ్జంకి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** మండల కేంద్రంతో పాటు బేగంపేట, తోటపల్లి గ్రామాల్లో మండల పశువైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నట్టల నివారణ మాత్రలు పంపిణీచేశారు. ఎంపిపి నిర్మల, జడ్పీటిసి కవిత మాట్లడుతూ గొ ర్రె కాపారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గొర్రెకాపరులు ఎప్పటికప్పుడు పశువైద్యాధికారుల సూచనలు పాటిస్తూ మూగజీవాలను కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ద్యావనపల్లి మంజుల, ఎంసి చైర్మన్ కచ్చు రాజయ్య, నాయకులు మహిపాల్‌రెడ్డి, బోనగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు స్టీల్ గ్లాసుల పంపిణీ

**మర్కుక్, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉదయం శ్రీసాయి అన్నపూర్ణ ట్రస్టు వారు రాగిజావ అందిస్తున్న విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బాల్‌రెడ్డి బుధవారం విద్యార్థులు రాగి జావ తాగేందుకుగానూ స్టీల్ గ్లాసులను స్థానిక సర్పంచ్ లక్ష్మిరాములుగౌడ్, ఎంపిటిసి గోలి నరేందర్, ఎంఈఓ ఉదయభాస్కర్‌రెడ్డిలతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిటిసి గోలి నరేందర్, మాజీ సర్పంచ్ బిల్ల శ్యాంసుందర్ పాఠశాలలో స్వామి వివేకానంద, సరస్వతీ మాతల విగ్రహాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే గ్రామానికి చెందిన గోవర్ధన్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డిలు విద్యార్థుల విద్యకు అవసరమయ్యే మెటీరియల్ కోసం చెరో రూ.15వేల చొప్పున అందిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండల్‌రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ బాల్‌రెడ్డి, మాజీ చైర్మన్ కుమ్మరి కనకయ్య, విద్యుత్ శాఖ సిబ్బంది గోవర్ధన్‌రెడ్డి, బొగ్గుల చంద్రం, గడీల చంద్రం, స్టార్ యూత్ నాయకులు మహిపాల్‌రెడ్డి, సురేష్, రాము, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఓంకార్ రాధాకృష్ణ, ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, చిన్నికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### పేదింటి ఆడపడుచు వివాహానికి పుస్తెలు మెట్టెలు అందజేత

**కొల్చారం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** పేదింటి ఆడపడుచు వివాహానికి బీజేపీ రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి బుధవారం పుస్తెలు, మెట్టెలు అందజేశారు. మండల పరిధిలోని వరిగుంతం గ్రామనికి చెందిన చిన్నారపు విఠల్, ప్రమీల దంపతుల కుమార్తె సంతోష వివాహానికి రాష్ట్ర బీజేపీ నాయకులు రఘువీరారెడ్డి పుస్తె మెట్టెలను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరిగుంతం బీజేపీ బూత్ అధ్యక్షులు భూతిపురం అరుణ్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్ పాల్గొన్నారు.

**శివ్వంపేటలో...**

**శివ్వంపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఉసిరికపల్లి గ్రామంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అశోక్ సాదుల ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు రఘువీరారామిరెడ్డి గిద్దె సత్యనారాయణగౌడ్, సుగుణ దంపతుల కూతురుకు పుస్తెలు మెట్టెలు బభూకరించారు. అదేవిధంగా కందనపల్లి ప్రభాకర్, లక్ష్మీ దంపతుల కూతురు మౌనిక వివాహానికి, లింగం లక్ష్మమ్మ దంపతుల కూతురు లక్ష్మీ వివాహానికి పుస్తెలు మెట్టెలు అందజేశారు. బీజేపీ రాష్ట్ర నాయకులు రఘువీరారామిరెడ్డి ఉదార స్వభావానికి పేదింటి ఆడపడుచుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, ప్రవీణ్, రాములు, కృష్ణ, మల్లేష్, దావిద్, మారుతి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

### గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందులు

**కొల్చారం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వరిగుంతం గ్రామంలో బుధవారం సర్పంచి ఉమారాణిశ్రీకాంత్, మండల నాయకులు సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందులు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న నట్టల నివారణ మందులను అన్ని గ్రామాలు, తండాలలో ఉన్న జీవాలన్నింటికి తాగించి అంతర పరాన్న జీవుల బారి నుండి కాపాడుకొని జీవాలను ఆరోగ్యంగా ఉంచుకొని జీవాల పెంపకందారులు అధిక లాభాలను పొందాలని సూచించారు. కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ గట్టయ్య, సిబ్బంది మహిపాల్, పశుమిత్ర లక్ష్మీ, జీవాల పెంపకందారులు పాల్గొన్నారు.

**వెల్దుర్తి మండలంలో...**

**వెల్దుర్తి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం బుధవారం నుండి ఈ నెల 28వ తేదీ నిర్వహించడం జరుగుతుందని వెటర్నరీ డాక్టర్ రేఖ రసజ్ఞ అన్నారు. బుధవారం మండల పరిధిలోని శేరిలా గ్రామంలో నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సుమారు 507 గొర్రెలు, 138 మేకలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగిందన్నారు.

## రంగాపూర్ సర్పంచ్‌కు పితృవియోగం

### -కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



సర్పంచ్ ఎనుగొండ రమేష్ గౌడ్‌ను ఓదారుస్తున్న ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**నందిగామ ఫిబ్రవరి22,ప్రభాతవార్త :** నందిగామ మండలం రంగాపూర్ గ్రామ సర్పంచ్ ఎనుగొండ రమేష్ గౌడ్ తండ్రి బీమయ్య గౌడ్ (75) గత కొన్ని రోజులుగా తీవ్ర అస్వస్థతకు గురై బుధవారం ఉదయం మృతి చెందారు.బీమయ్య గౌడ్ మృతి చెందారన్న సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ రంగాపూర్ చేరుకొని బీమయ్య గౌడ్ మృతదేహాంపై పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం సర్పంచ్ రమేష్ గౌడ్‌ను కుటుంబీకులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అంత్యక్రియలు పూర్తైయ్యేవరకు ఉండి సంతాపాన్ని వ్యక్తం చేశారు. అంతకుముందు ఎమ్మెల్యే తనయుడు వై.మురళీ యాదవ్,జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్,నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి,బీఆర్ఎస్ మహిళా నాయకురాలు రాజ్యలక్ష్మీతో వచ్చి సర్పంచ్ రమేష్‌గౌడ్‌ను ఓదార్చారు.సంతాపం తెలిపిన వారిలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జిల్లెల రాంరెడ్డి,ప్రముఖ సంఘ సేవకులు జె.గోవర్ధన్ గౌడ్,అడ్వకేటు బసప్ప, సర్పంచ్‌లు జెట్టాకుమార్,గోవింద్ అశోక్ స్వామి,జె.కె నర్సింలు,జెట్టవత్ రాజు నాయక్,సింగిల్ విండో చైర్మన్ రాజ్ గోపాల్,నాయకులు తుల సిరాంనాయక్,జాంప,రాందాసు,కల్వకోలు శేఖర్ గౌడ్, చంద్రశేఖర్,శ్రీనివాస్ గౌడ్,తోట భాస్కర్,గోవు రవిందర్,బి.దేవేందర్ యాదవ్, ఆవుల అంజనేయులు,జ్ఞానేశ్వర్,జింకల జంగయ్య,జాంగారి రాములు ,తదితరులున్నారు.

## నట్టల నివారణ మందులను తప్పనిసరి వేయించాలి




**నాగారం ఫిబ్రవరి22,ప్రభాతవార్త :** గోర్రెమేకల కాపల దారులు నట్టల నివారణకు మందులు తప్పనిసరిగా వేయించాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు.మున్సిపల్ పరిధిలోని గొర్రెలకు మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందులు చైర్మన్ చంద్రారెడ్డి వేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ...ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న నట్టల నివారణ మందులను గొర్రెలకు ,మేకలకు తాగించి లబ్ధిపొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైద్యులు,కె.బలరాం,ఎం.శారద పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



సమావేశంలో మాట్లాడుతున్న విష్ణువర్ధన్‌రెడ్డి

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 22,(ప్రభాతవార్త):** రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలన్ని నెరవేర్చాలని బిజెపి సినియర్ నాయకుడు పాలమురు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. ప్రజా గోస బిజెపి బరోసా కార్యక్రమంలో భాగంగా రావిర్యాల గ్రామంలో స్ట్రిట్ కార్నర్ సమావేశాన్ని మండలంలోని రావిర్యాల గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలకు అనేక ఇబ్బందులు పెడుతున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం వాడుకుంటుందని ఆయన తెలిపారు. కేంద్రం నుంచి వస్తున్న నిధుల వివరాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజెయాలని అన్నారు. ప్రజా సమస్యల సాధన కోసం బిజెపి కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బోయ కర్మయ్య, రాజు, శ్రావన్, మురళి, మల్లేష్, లక్ష్మయ్య, యాదయ్య, చెన్నయ్య. బాలకృష్ణ, నర్సింహులు, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి



కంటి వెలుగు ప్రారంభిస్తున్న ఎంపిపి యాదమ్మ

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 22,(ప్రభాతవార్త):** కంటి వెలుగును అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి యాదమ్మ అన్నారు. బుదవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని గుర్రంపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి పథకాన్ని అర్హులైన వారందరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కిష్టమ్మ, ప్రవీన్, అశ్వక్, నరేష్, మంజుల, అంజనేయులు, మల్లయ్య, మల్లేష్, సాయి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

**తలకొండపల్లి ఫిబ్రవరి22,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని మాదాయపల్లి గ్రామానికి చెందిన ఆయిల్ చెన్నయ్య అనారోగ్యంతో మృతి చెందాడంతో ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుయజేస్తూ 3వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జయ్యమ్మ శ్రీనివాస్, వార్డు సభ్యులు మదిగట్ల యాదయ్య,గ్రామ కమిటీ అధ్యక్షుడు లక్ష్మీ నారాయణ ముదిరాజ్,కొత్తూర్ శేఖర్,సత్యం గౌడ్,అమరేందర్, అంజయ్య,గోవర్ధన్,యాదయ్య,భగవంత్,శ్రీశైలం,నాయకులు,పాల్గొన్నారు.

**రాంపూర్ గ్రామంలో :** మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన కావలి శ్రీరాములు మరణించడంతో గ్రామ బీఆర్ఎస్ నాయకులు ద్వారా తెలుసుకున్న శ్రీనివాస్ యాదవ్ 2వేలు రూపాయలు మరియు గ్రామ నాయకులు వెయ్యి రూపాయలు మొత్తం రూ.3వేలను అందజేశారు.అదే విధంగా ఇటీవల మరణించిన దొరబాబు జంగమ్మ కుటుంబ సభ్యులకు గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు చిన్న హరిమోహన్ రెడ్డి 50కెజీల బియ్యం,మాజీ ఎంపిటిసి యాదయ్య 25 కేజీల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు చిన్న హరి మోహన్ రెడ్డి,సీనియర్ నాయకులు కటికల యాదయ్య,శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ శ్రీశైలం యాదవ్,వార్డు సభ్యులు మీసాల ఆంజనేయులు,నాయకులు విజయ్,అంజయ్య,ఎమ్మార్పిఎస్ గ్రామ అధ్యక్షుడు యాదయ్య,డి.అంజయ్య, రామదాసు, జంగయ్య, శేఖర్,సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# వడ్డీ రాయితీ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోండి

**-ఫిబ్రవరి28లోపు చెల్లిస్తే 4శాతం వడ్డీ**
**-గడువు దాటితే 13శాతం వసూలు**
**-పిఏసిఎస్ ద్వారా రూ.కోటి పంట రుణాలు లక్ష్యం**
**-రైతుపక్షపాతి ముఖ్యమంత్రి కెసిఆర్**
**-డిసిసిబి డైరెక్టర్, పిఏసిఎస్ చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్త**



ఆమనగల్లులో పిఏసిఎస్ పాలకవర్గ సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్త

**ఆమనగల్లు, ఫిబ్రవరి22, ప్రభాతవార్త:** పిఏసిఎస్‌లో తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తే వడ్డీ రాయితీ అవకాశాన్ని కల్పిస్తున్నట్లు డిసిసిబి డైరెక్టర్, పిఏసిఎస్ చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్త అన్నారు. ఫిబ్రవరి28లోపు చెల్లించే వారికి కేవలం 4శాతం వడ్డీ అవకాశం కల్పించామని, గడువు దాటిన తరువాత చెల్లించే రుణాలకు 13శాతం వడ్డీ కట్టవలసి ఉంటుందని ఆయన వివరించారు. ఆమనగల్లు పట్టణంలోని పిఏసిఎస్ కార్యాలయంలో బుధవారం ఉదయం పాలకవర్గ సాధారణ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. సంఘం బలోపేతం, రుణాల రికవరీలు, కొత్త రుణాల మంజూరు వాటిపై, రాబోవు రోజులలో చేపట్టవలసిన కార్యాచరణపై సుధీర్ఘంగా చర్చించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్త మాట్లాడుతూ...సింగిల్ విండోల ద్వారా రైతులకు అనేక రకాల సేవలందిస్తున్నామన్నారు. రుణాలు, విత్తనాలు, ఎరువులను అందిస్తూ రైతులను, వ్యవసాయరంగాలను ప్రోత్సహిస్తున్నామని ఆయన గర్వంగా చెప్పారు. ప్రభుత్వ ఆశయాలకనుగుణంగా పిఏసిఎస్‌లు పనిచేస్తున్నాయని, రైతులకు పంట రుణాలు అందిస్తూ వారి తోడ్పాటుకు కృషి చేస్తున్నామని చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్త తెలిపారు. కాగా 2022-23 ఆర్థిక సంవత్సరంలో కోటి పంటరుణాలు ఇచ్చేందుకు లక్ష్యంగా నిర్ణయించుకోగా ఇప్పటి వరకు 30లక్షలు రుణాలు అందజేసినట్లు చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్త తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో సింగిల్ విండోలు మొక్కుబడిగా పనిచేశాయని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాడిన తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ సింగిల్ విండోలను బలోపేతం చేసి రైతులకు మెరుగైన సేవలందిస్తున్నారని కొనియాడారు. రైతుబంధు, రైతుభీమా, సాగునీటి ప్రాజెక్టులు, పంట రుణాలు వంటి అనేక పథకాలు రైతులకు అందిస్తూ తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయరంగాన్ని నేడు దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దారని గంప వెంకటేశ్‌గుప్త అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటున్న రైతాంగం నేడు కోటి ఎకరాలలో సాగు చేస్తూ దేశానికీ తెలంగాణ రాష్ట్రం అన్నపూర్ణగా మారిందన్నారు. కాగా బకాయిపడ్డ పంట రుణాలను రికవరీ చేసేందుకు ఇచ్చిన వడ్డీ రాయితీ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని గంప వెంకటేశ్‌గుప్త రైతులకు సూచించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ దోనాదుల సత్యనారాయణ, డైరెక్టర్లు జోగు వీరయ్య, వెంకటేశ్, దోల్యా నాయక్, శ్రీపాతి వెంకట్‌రెడ్డి, చెన్నమ్మ, జంగమ్మ, సీఈఓ గోరటి దేవేందర్, కార్యాలయ సిబ్బంది చుక్క అల్లాజీగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో రానున్నది బిజెపి ప్రభుత్వమే



శక్తి కేంద్ర కార్నర్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడుతున్న నాయకులు

**యాచారం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** దేశంలో మాదిరిగానే రాష్ట్రంలోనూ రానున్న ఎన్నికల్లో బిజెపి జయకేతనం ఎగురవేస్తుందని, దేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగాలని మాజీ మంత్రి సుద్దాల దేవయ్య పేర్కొన్నారు. ప్రజా గోస - బిజెపి భరోసా యాత్రలో భాగంగా బుధవారం మండలంలోని మొండిగౌరెల్లి గ్రామంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌కు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజాకర్షక హామీలు ఇచ్చిన కెసిఆర్ ఇప్పుడు రెండవ దఫా అధికారంలోకి వచ్చి నాలుగేళ్ల పూర్తయినా హామీలను నెరవేర్చడం లేదని, ఆయన పాలన మొత్తం నిజాం, తుగ్లక్ పాలనను గుర్తు చేసేలా ఉందని ఎద్దేవా చేశారు. రైతు రుణమాఫీ, ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, దళిత బంధు, నిరుద్యోగ భృతి తదితర పథకాలతో రాష్ట్ర ప్రజలను మోసం చేసుకుంటూ కాలం గడుపుతున్నారని విమర్శించారు. మరొక అతిధి మర్రిపల్లి అంజయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా 12 కోట్ల మరుగుదొడ్లు నిర్మించిందని, 14 కోట్ల గ్యాస్ పొయ్యిలను ఉచితంగా అందజేసిందని గుర్తు చేశారు. రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలతో పాటు వ్యవసాయ పనిముట్లపై రాయితీ కల్పిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు సాగుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణలో నిరంకుశ పాలనను అంతమొందించాలంటే ప్రజలు బిజెపి పార్టీని ఆశీర్వదించాలని కోరారు. అదే విధంగా మాల్‌లో నిర్వహించిన బిజెపి కార్నర్ మీటింగ్‌లో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాష మాట్లాడుతూ తెలంగాణ దళిత ముఖ్యమంత్రి హామీ అమలుకు నోచుకోలేదన్నారు. దళితులకు మూడెకరాల భూమి, మాల్ - మర్రిగూడ రహదారి ఏర్పాటు హామీలను పాలకులు మర్చిపోయారన్నారు. ఈ కార్యక్రమాల్లో బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్, గోగికర్ రమేష్ చింతుల్ల, సర్పంచ్‌లు జగదీష్ యాదవ్, విజయ్‌కుమార్, ఉపసర్పంచ్ మేకల యాదగిరిరెడ్డి, వార్డు సభ్యులు కుంటి పాండు యాదవ్, ఓబిసి మోర్చా జిల్లా నాయకులు నక్క శ్రీనివాస్ యాదవ్, బిజెవైఎం జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ఎలిమినేటి ప్రతాప్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు పత్తి రాజు, మండల కార్యదర్శి కుంటి రాజు యాదవ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు గుర్రం శైలజారెడ్డి, బూత్ అధ్యక్షులు గుడాల వెంకటేష్, శెట్టిపల్లి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సురంగల్ గ్రామంలో ఘనంగా కట్టమైసమ్మ మహోత్సవాలు

**మొయినాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** మొయినాబాద్ మండలంలోని సురంగల్ గ్రామంలో ఘనంగా కట్టమైసమ్మ నూతన దేవాలయ ప్రారంబోత్సవ సందర్భంగా ఘనంగా నాలుగు రోజుల పాటు మహోత్సవాలు నిర్వహిస్తున్నామని గ్రామ సర్పంచ్ గడ్డం లావణ్య అంజిరెడ్డి పేర్కొన్నారు. కట్టమైసమ్మ దేవాలయ కమిటి నిర్వాహకులు, గుమ్మల నర్సింహ రెడ్డి, కందికొండ మల్లేష్, అవుసుల భాస్కరచారి, తదితరులు కలిసి బుదవారం కట్టమైసమ్మతల్లికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మంగళవారం నుండి నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యాక్రమంలో భాగంగా యజ్ఞా యాగాలతో అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజా కార్యాక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు, అన్ని విధాల మా గ్రామాన్ని సుఖ సంతోషాలతో కాపుడుతున్న కట్టమైసమ్మతల్లికి కి గ్రామస్థులంతా కలిసి ఏకతాటిపైకి వచ్చి, ఈ మహోత్సవాలను నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గ్రామాల్లో అన్ని వర్గాల వారు మరియు గ్రామ పెద్దలు, ఆలయ కమిటి నిర్వాహకులు అంతా కలిసి అమ్మవారికి నూతనంగా ఆలయ నిర్మాణం కోసం కృషి చేసి అమ్మవారి దీవెనలతో ఇప్పటి వరకు పూర్తి చేసామని అన్నారు, గ్రామ పెద్దలు, ఆలయ ప్రాంభోత్సవ నిర్వాహకులు గుమ్మాల నర్సింహారెడ్డి, కందికోండ మల్లేష్, అవుసుల భాస్కర్, ఎస్.రాములు, గ్రామ పెద్దలు గాండ్ల బద్రప్ప, కోమటి విశ్వనాథం, పెద్ద వెంకట్‌రెడ్డి, మాజి సర్పంచ్‌లు, అవుసుల లావణ్య భాస్కరచారి, మ్యాకల రాంచెంద్రయ్య, మరియు గ్రామ వివిదపార్టీల నాయకులు నిర్దుల మహేందర్ రెడ్డి, గడ్డం వెంకట్ రెడ్డి, గడ్డం మహేందర్ రెడ్డి, గుమ్మాల సీతారామ్ రెడ్డి, గ్రామ యువకులు, గ్రామ వార్డు మెంబర్లు తధితరులు పాల్గోని పెద్ద ఎత్తున అమ్మవారి పూజలు నిర్వహిస్తున్నామని అన్నారు, శుక్రవారం విగ్రహ ప్రతిష్టాపన కార్యాక్రమం ఉంటుందని ఈ కార్యాక్రమానికి ఎంపీ రంజిత్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మండల జెడ్పిటీసి, ఎంపీపీలు పాల్గోంటున్నారని తెలిపారు, ఈ మహోత్సవాల సందర్బంగా ప్రతి రోజు ఆలయం వద్ద అనాధాన కార్యాక్రమం నిర్వహిస్తున్నామని గ్రామస్థులంతా కలిసి చేసుకుంటున్న పండుగని తెలిపారు.



# కెటిఆర్ రాకతో

## వివిధ పార్టీల నాయకుల ముందస్తు అరెస్ట్

### -అక్రమ అరెస్టులతో ప్రజా పోరాటాలను ఆపలేరు

### -విజయార్యా క్షత్రియ , ఉప్పరి శ్రీనివాస్



**మొయినాబాద్, ఫిబ్రవరి 22,ప్రభాతవార్త :** అక్రమ అరెస్టులతో ప్రజా పోరాటలను ఆపలేరని, బీఆర్ఎస్ పార్టీ, కేసిఆర్ నిరంకుష పాలనకు అక్రమ అరెస్టులు నిదర్శనమన్నారు, బుధవారం కల్వకుంట్ల తారకరామారావు, మున్సిపల్ మినిస్టర్ షాబాద్ మండలంలోని ఒ కంపెని ప్రారంభోత్సవానికి వెళ్తుండగా మొయినాబాద్ నుండి, చేవెళ్ల నియోజకవర్గంలోని వివిధ ప్రతిపక్ష పార్టీల నాయకులను అర్ధరాత్రి అరెస్టులు చేసి ఆయా మండల పోలీస్టేషన్‌లకు తరలించారు. ఈ సందర్భంగా బిఎస్పి రాష్ట్ర కన్వినర్ విజయార్యాక్షత్రియ మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉంటు, ప్రజా సమస్యలపై అలుపెరుగని ఉద్యమాలు చేస్తుంటే, ప్రజా శ్రేయస్సు కోరిన ప్రతిపక్ష నాయకులను అరెస్టులు చేయడం ఇది రాష్ట్ర ప్రభుత్వ చాతగాని తనమని అన్నారు, షాబాద్ మండలంలో వందల మంది రైతుల భూములను అక్రమంగా గుంజుకోని కార్పోరేట్ సంస్థలకు కట్టబెటిందని, రైతులకు ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వకుండా, ఎక్కడి ప్రజా సమస్యలను అక్కడే వదిలి ఏ ముఖం పెట్టుకోని చేవెళ్ల నియోజకవర్గానికి వచ్చాడని అన్నారు, ప్రజా సమస్యలు తప్పా మేము మా యొక్క సోంత పనుల కోసం మంత్రి కేటిఆర్‌ను అడుగుతామా అని ప్రశ్నించారు, ప్రభుత్వ ఒత్తిడికి తల్గోగ్గిన పోలీసులు అర్ధరాత్రి అరెస్టులు చేశారని ,పాతకాలంలో రాజు, వస్తుంటే ప్రజలను ఎదురుగా ఉండకుండా ఇండ్లలోకి పంపేవారని, ఇప్పుడు కేటిఆర్ నిజాం రాజులాగా అనుకుంటున్నాడని యువరాజు వస్తుంటే ప్రజలు సమస్యలు చెప్పుకోవద్దాని ప్రశ్నించారు, కేటిఆర్‌కు దమ్ముంటే ప్రజల్లోకి వచ్చి వారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎన్ని నెరవేర్చారో తెలుపాలని అన్నారు, తెలంగాణ అసైన్డ్ భూముల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శ్రీనివాస్, మండలంలోని బిఎస్పి, నాయకులు రాజమహేంద్ర వర్మ, అబ్రహమ్ లింకన్, మండల కన్వినర్ విక్రమ్ రాయ్, సిపిఐ మండల కార్యాదర్శి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకఉలు మరియు తధితర నాయకులను అరెస్టు చేసి పోలీస్టేషన్‌కు తరలించారు.

# కుట్టు మిషన్లు అందజేత



కుట్టుమిషన్లు అందజేస్తున్న హోఫ్ ఫౌండేషన్ చైర్మెన్

**షాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** సమాజం పట్ల సేవ చేయాలని సంకల్పంతో ముందుకు వచ్చి సేవా కార్యక్రమాల ద్వారా పేదలకు చేయూతానందిస్తున్న హోఫ్ ఫౌండేషన్, లైన్స్ క్లబ్ చైర్మెన్ కొండా విజయ్‌కుమార్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు. ఈసందర్భంగా ఫౌండేషన్ చైర్మెన్ కొండా విజయ్‌కుమార్ మాట్లాడుతూ... మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. మహిళలకు చేదోడు, వాదోడుగా ఉండాలనే లక్ష్యంతో కుట్టుమిషన్‌లు అందిస్తున్నట్లు తెలిపారు. లైన్స్ క్లబ్ సభ్యులు మల్లేష్, మల్లిఖార్జున్, షఫీ, అడ్డు, సుదీర్ తదితరులు ఉన్నారు.

### పేద విద్యార్థుల ఉన్నత చదువులకు చక్కటి అవకాశం

#### స్వేరో స్టూడెంట్ రాష్ట్ర జనరల్ సెక్రెటరి వెంకట్ ముదిగొండ

**మొయినాబాద్, ఫిబ్రవరి 22,ప్రభాతవార్త :** పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడానికి చక్కటి అవకాశం స్వేరో నెటవర్క్ కలిపిస్తుందని, రాష్ట్ర స్వేరో స్టూడెంట్ రాష్ట్ర జనరల్ సెక్రెటరి వెంకట్ ముదిగొండ అన్నారు. బుదవారం ఆయన వార్త పత్రికతో మాట్లాడుతూ డిగ్రీ నుండి పీజి. వరకు మరియు ప్రొఫెషనల్ కోర్సుల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి అర్హులని, డిగ్రీ, పీజీలు చదువుతున్న యువతి, యువకులు, ప్రతి ఒక్కరు, ధరఖాస్తు చేసుకోవాలని ఓ ప్రకటనలో తెలిపారు, ఎంపికైన వారికి ల్యాబ్‌టాప్, నగదు బహుమతులు అందజేస్తామని అన్నారు, గత సంవత్సరం ఎంతో మంది విద్యార్థులు ఫెలోషిప్ ద్వారా లబ్ది పోందారని ఈ సందర్బంగా గుర్తుచేశారు, ఆసక్తికలిగిన వారు ఈ నెల పిబ్రవరి 25 తారీఖు వరకు చివరి అవకాశంగా ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు, మరిన్ని వివరాల కోసం స్వేరో వెబ్‌సైట్‌లో ధరఖాస్తులను డౌన్‌లోడ్ చేసుకొని మొయిల్ చేయాలని సూచించారు, ధరఖాస్తు చేసుకోవాల్సిన వెబ్‌సైట్ డబ్ల్యూ,డూబ్ల్యూ, డబ్ల్యూఎస్‌డబ్ల్యూ, ఎఈఆర్‌వోఈఎస్, వోఆర్ జి.లో ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు, తధిపరి వివరాల కోరకు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు, 9248788248ను సంప్రదించాలని తెలిపారు.

## రిలే నిరహార దీక్షలకు మల్రెడ్డి నిరంజన్‌రెడ్డి మద్దతు



కార్యక్రమంలో మాట్లాడుతున్న మర్రి నిరంజన్‌రెడ్డి

**యాచారం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ శివారులో కిసాన్ ఆగ్రో ఫీడ్ కంపెనీ పేరుతో నిర్వహిస్తున్న బొక్కల పరిశ్రమను వెంటనే మూసివేయాలని గ్రామస్తులు చేపట్టిన రిలే నిరహార దీక్షలు బుధవార ం 21వ రోజుకు చేరాయి. ఈ నిరహార దీక్షలకు ఇబ్రహీంపట్నం మాజీ ఎంపిపి, కాంగ్రెస్ నాయకులు మర్రి నిరంజన్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో బొక్కల క ంపెనీ నిర్వహణతో దుర్గంధం వెదజల్లి చుట్టుపక ్కల గ్రామాల ప్రజలు పలు వ్యాధులకు గురవడంతో పాటు పంట పొలాలు దెబ్బతింటున్నాయన్నారు. గత 21 రోజులుగా ధర్నా చేస్తున్నా అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. రహదారుల దిగ్బంధనంతో సమస్య పరిష్కారమవుతుందన్నారు. గ్రామం నుండి ప్రతి ఒక్కరు ఇలా ఇబ్బందులను పరిష్కరించాలని కోరుతుంటూ ప్రభుత్వం, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం శోచనీయమన్నారు. ఆయన వెంట ఉద్యమ నాయకులు డాక్టర్ చిక్కుడు గుండాలు, వార్డు సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, కమలాకర్‌రెడ్డి, జంగయ్య పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణానికి ఉప్పల ట్రస్ట్ చేయూత

**కడ్తాల్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** మండలంలో రావిచేడ్ గ్రామానికి చెందిన సాయిరాం తల్లిదండ్రులను కోల్పోయారు. తన నాన్నమ్మతో కలిసి సొంత ఇల్లు లేక ఇబ్బంది పడుతున్నాడు. విషయం తెలుసుకున్న ఉప్పల వెంకటేష్ యువసైన్యం ద్వారా తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్ ద్వారా ఇంటి నిర్మాణానికి బుధవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో కాసగళ్ల రమేష్, చేకూరి రాజు, షావుకారి మల్లయ్య, నరసింహారెడ్డి, కారోబార్ కృష్ణయ్య, శేరి చంద్రయ్య, మార్చ శేఖర్, తిరుపతినాయక్, ఎమ్మార్పిఎస్ అబ్బు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడిపిల్ల పెండ్లికి ఉప్పల ట్రస్ట్ సాయం



**తలకొండపల్లి ఫిబ్రవరి22,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన స్వప్నకు అమ్మనాన్నలు లేకపోవడంతో స్వప్న పెళ్లికి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల ట్రస్ట్ ద్వారా 15వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో అరుణ్ హనుమాన్, దేవాలయం వైస్ చైర్మన్ టి.ఆంజనేయులు గౌడ్,మాజీ ఉప సర్పంచ్ మల్లేష్, అరుణ్ ,తలకొండపల్లి గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పద్మ విటల్,నాయకులు బుచ్చిబాబు,రమేష్,దశరథం,శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

### నిరంతరంగా గడపగడపకూ నమో మాతృమూర్తి : పాలమూరు



ప్రోటీన్ బాక్సులను అందజేస్తున్న పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, తదితరులు

**కొందుర్గు, ఫిబ్రవరి 21, (ప్రభాతవార్త) :** పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ తరుపున నిరంతరంగా గర్బిణీ మరియు బాలింతలకు పౌష్టికాహార పౌడర్ డబ్బాలను అందజేస్తామని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని రాంచంద్రాపూర్, సోమారంపాడ్, శ్రీరంగాపూర్, చిన్నఎల్కిచర్ల, అయోధ్యపూర్ తాండ, రామన్నగూడ తాండ, పర్వతాపూర్‌లలో ఇంటింటికి వెళ్లి గర్బిణీ బాలింత అక్కా చెల్లెళ్లకు ఒక్కొక్కరికి నాలుగు నెలలకు సరిపడే ప్రోటీన్ బాక్సులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజయభాస్కర్, మోహన్‌సింగ్ నాయక్, కోమరబండ శ్రీశైలం, సురేష్, విజయ్, వెంకట్‌రెడ్డి, సత్యం, మరాటి మల్లేష్, పిచ్చకుంట్ల రమేష్, వెంకటేష్‌గౌడ్, జంగయ్యతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని డీపీవోకు వార్డు సభ్యుల ఫిర్యాదు



కొర్రెముల పంచాయతీ కార్యదర్శిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతూ డీపీవో రమణమూర్తికి ఫిర్యాదు చేస్తున్న కొర్రెముల పంచాయతీ సభ్యులు.

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** పంచాయతీ విధుల పట్ల ఆశ్రద్ధ నిర్లక్ష్యం వహిస్తూ ఆదాయానికి గండికొడుతున్న పంచాయతీ కార్యదర్శిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ కొర్రెముల పంచాయతీ సభ్యులు బుధవారం జిల్లా అదనపు కలెక్టర్‌తో పాటు జిల్లా పంచాయతీ అధికారి రమణమూర్తికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పంచాయతీలో ఇండ్ల నిర్మాణానికి నకిలీ పత్రాలతో అనుమతులు ఇచ్చి పంచాయతీకి రావాల్సిన ఆదాయానికి గండికొడుతుందని సభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నారు. గత మూడు సంవత్సరాలుగా ఇదే పంచాయతీలో కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ పంచాయతీ సమావేశాల్లో పాలకవర్గం చేసినా తీర్మానాలుఅమలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. ఈ విషయమై పంచాయతీ సభ్యులు ప్రశ్నిస్తే మీకు ఏమి తెలియదని గౌరవ వార్డు సభ్యుల పట్ల హేళనగా మాట్లాడుతూ సదరు సభ్యులను అవమాన పరుస్తున్నట్లు సభ్యులు పేర్కొన్నారు. పంచాయతీలో తనకు లాభం చేకూరే పనులను మాత్రమే చేపడుతూ ప్రజల అవసరమైన పంచాయతీ పాలకవర్గం తీర్మానాలు చేసినా పనులు పట్టించుకోవడం లేదని సభ్యులు పేర్కొన్నారు. పంచాయతీలో తన విధుల పట్ల అవకతవకలకు పాల్పడుతున్నా పంచాయతీ కార్యదర్శిగా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సభ్యులు ఎరుకల దుర్గారాజు గౌడ్, కె. ఈశ్వరీ, కె. బార్గవి, పి.బాబు, జె. స్వామి, ఎం. సుష్మ, జి. లక్ష్మి తదితరులు జిల్లా అదనపు కలెక్టర్‌కు, జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## బైక్ ఢీ వ్యక్తి మృతి

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అర్ధరాత్రి గుర్తు తెలియన వ్యక్తి రోడ్డుపై నడుస్తుండగా వెనుకనుండి మంచాల్ వైపు వెళ్తున్న బైక్ ఢీ కోంది.దీంతో వ్యక్త అక్కడికక్కడే మృతి చెందాడు. వృతదేహాన్ని ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురికి తరలించారు.బైక్ నడుపుతున్న వ్యక్తికి తీవ్రగాయాలు కావడంతో నగరంలోని ఓ ప్రైవేటు అసుపత్రికి తరలించారు.కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

